# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,18 జూలై 2024




## గోవింద గిరిపై తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు





**రంపచోడవరం,మేజర్‌న్యూస్:**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గోవింద గిరిపై తిరుమల తిరుపతి దేవస్థానమువారునిర్మించి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య క్షేత్రంలో ఆషాడ మాస శుద్ధ ఏకాదశి (తొలి ఏకాదశి) సందర్భంగా విశేష పూజలు బుధవారం నిర్వహించారు.

ఆలయ అధికారినారాయణరాజు ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాల నడుమ పండితులు సాయి రామశర్మ ఘనపాఠి వేదమంత్రాలతోఆలయ అర్చక స్వాములు దీవిపార్ధ వేంకటరామ శ్రీనివాస్, గోవర్ధనం శ్రీ మణికంఠాచార్యులు ప్రత్యేకపూజలు, విశేష ఆరాధనలు,సహస్రనామార్చనలు జరిపించారు. ఈసందర్భం గా విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపకులు కంబాల శ్రీనివాసరావు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నసమారాధన జరిగింది.

రంపచోడవరం శ్రీ కోదండరామాలయంలో ఆలయ అర్చకులు యజ్ఞసూర్య సాయి కిరణ్ తులసి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కాగా నారాయణగిరి శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఆలయ అర్చకులు అద్దంకి వెంకటేశ్వరరావు విశేష పూజలు జరిపించారని రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయ కర్త నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేసారు.

## శ్రీ జనని ట్రాన్స్‌మిల్లర్ యాజమాన్యం...

# బరితెగించి అక్రమాలు

## చర్యలు ఎక్కడ..?



### వైసీపీ నాయకుల అండదండలతో చెలరేగారు... ఇప్పటికీ అదే తీరు!

- సుమారు 6000 గజాల్లో రెడీ మిక్స్ ప్లాంట్
- అర్బన్ అథారిటీ నుంచి అనుమతులు లేకుండా నిర్మాణాలు-నిర్వహణ
- అడ్డుకోవాల్సిన పంచాయితీ అధికారులు మామూళ్ల మత్తులో...
- లేబర్ లైసెన్స్, పొల్యూషన్ ఎన్ఓసీ, ఆపరేట్ అనుమతులు,ఇఎస్ఐ, పిఎఫ్, నీటి కనెక్షన్ మరియు మురుగునీటి కనెక్షన్ తదితర అనుమతులు అనుమానమే..!
- ప్లాంట్ నుంచి పెద్దయెత్తున బయటకు వస్తున్న దుమ్ము, హానికర గాలి, మురికి నీరు
- ఎటువంటి అనుమతులు లేకుండా యధేచ్ఛగా బరితెగింపు
- పంచాయితీకి ఒక్క పైసా ట్యాక్స్ కట్టని శ్రీ జనని యాజమాన్యం
- భారీ వాయు కాలుష్యం
- వైసీపీ పాలనలో శ్రీ జననీ బెదిరింపుల పర్వం
- కార్మికుడు సత్యసాయి మరణంపై హత్య కేసుగా పోలీసులు దర్యాప్తు చెయ్యాలి ..!

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం కొప్పవరం గ్రామ పరిధిలో ఇస్కాన్ టెంపుల్ దగ్గర శ్రీ జననీ ట్రాన్స్‌మిల్లర్ పేరుతో రెడీమిక్స్ ప్లాంట్ అక్రమ కట్టడాలకు కేరాఫ్‌గా మారింది. ఇప్పటికే ఎన్నోసార్లు ఆ ప్లాంటుపై ఫిర్యాదులు ఇచ్చినా గత వైసీపీ ప్రభుత్వ పెద్దల అండతో బెదిరింపులకు దిగడం, అధికారులను భయపెట్టడం లాంటివి చేసి.. బరితెగించి అక్రమాలకు పాల్పడినట్లు చెబుతున్నారు. సుమారు 6000 గజాలకు పైగా ప్లాంట్ కోసం వినియోగిస్తున్నారు. గత గుడా, నేటి కుడా నుంచి ఎటువంటి నిర్మాణ అనుమతులు పొందకుండా ప్లాంట్‌ను ప్రారంభించారు. దీంతో పంచాయితీ అధికారులకు సంబంధం లేనివిదంగా ఇక్కడి పరిస్థితి తయారు చేశారు. యధేచ్ఛగా అక్రమాల వ్యవహారం నిర్వహిస్తూ, పంచాయతీకిట్యాక్స్ కింద చిల్లిగవ్వ కూడా చెల్లించడం లేదు. ఇదేమని అధికారులు అడిగితే బెదిరింపులు చేయడం, భయపెట్టడం వీరికి వెన్నతో పెట్టిన విద్యగా చెబుతున్నారు. ఎంతోమంది కార్మికులు పనిచేస్తున్నా రక్షణ ,భద్రతా చర్యలు కనీసం చేపట్టకపోవడం వీరికే చెల్లింది. కార్మిక చట్టాల ప్రకారం లైసెన్స్‌లు తీసుకున్నారో లేదో కూడా తెలియచేయడం లేదని కార్మికశాఖ అధికారులు. అదేవిధంగా ఈ ప్లాంట్ నుంచి వాయు కాలుష్యం భారీగా వస్తుందట. వీరికి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ నుంచి ఎన్ఓసీ, ప్లాంట్ నడపడానికి అనుమతులు ఇచ్చారో లేదో కూడా సంబంధిత అధికారులు తెలియదని చెప్తున్నారు. పని చేస్తున్న కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ అందిస్తున్నారా, ఇన్సూరెన్స్ పాలసీలు కట్టారా లేదో కూడా అధికారులకు తెలియదట. ఇంత స్థాయిలో గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని అన్ని శాఖల అధికారులను ఈ యాజమాన్యం బెదిరించి భయపెట్టినట్లు చెబుతున్నారు. ఇందులో ఎంతవరకు నిజం ఉందో డబ్బుకు ఆశపడి యాజమాన్యం చెప్పినట్లు అధికారులు ఆడారో ఇప్పుడు నిగ్గు తేల్చాల్సి ఉంది. శ్రీ జననీ ట్రాన్స్‌మిల్లర్ యాజమాన్యం అక్రమాలపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం....

ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :

- మిగతా 2 లో..

### రక్షణ లేని జీవితాలు

**శ్రీ జనని ట్రాన్స్‌మిల్లర్‌లో కనీస జాగ్రత్తలు కరువు**

- పనిచేసే కార్మికుల ప్రాణాలకు విలువ లేదా ..!
- ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి
- అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్న యాజమాన్యాలు
- కంపెనీల నిర్లక్ష్యంపై చట్టపరమైన చర్యలు శూన్యం
- సేఫ్టీ పరికరాలు లేక గాల్లో కలుస్తున్న ప్రాణాలు



- మిగతా 2 లో..

## ఏకలవ్యుడుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** ఆస్త్రవిద్యలో లక్ష్యాన్ని సాధించిన నాయకుడు ఏకలవ్యుడుని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు కొండారెడ్డి నరహర వరప్రసాద్ అన్నారు. ఆషాడమాసం తొలి ఏకాదశి సందర్భంగా స్థానిక బస్ స్టేషన్ వద్ద అంబాజీపేట మండల ఏకలవ్య ఎరుకుల యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్టీ అధ్యక్షుడు మానుపాటి గోవిందు,గాడాగణేష్‌పర్యవేక్షణలో మండల శాఖ అధ్యక్షుడు భారతి వాసు అధ్యక్షతన ఏకలవ్యుడు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో వరప్రసాద్ మాట్లాడుతూయువతఆయనను ఆదర్శం గా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అంతకుముందు చేడీ తాళింఖానా,అగ్గిభరాటాలతో విన్యాసాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏకలవ్యుడు విగ్రహం వద్ద నివాళ్లర్పించి కేకు కట్ చేసి పలువురికి పంచారు. కార్యక్రమంలోఎంపీపీదొమ్మేటి వెంకటేశ్వర రావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు, గణపతి వీరరాఘవులు, కొర్లపాటి గోపి,దొమ్మేటిసత్యమోహన్, లోకుల సురేష్ గాడాబోసుబాబు,కోసూరిఆనంద్,గాడామణియ్య,భారతి నాగబాబు, గాడాపండు,మానుపాటిరమేష్,సంఘసభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా రవణం వేణు



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** లయన్స్‌క్లబ్‌నూతన అధ్యక్షులుగా లయన్ రవణం వేణు గోపాలరావు మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంసి.వి. రామన్ క్యాంపస్ లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా రవాణా అధికారి టి.అశోక్ కుమార్ మరియు ఇన్సలేషన్ ఆఫీసర్ లయన్‌జి.ఎల్.టి. కోఆర్డినేటర్ డివిఎస్ రాజురమేష్ మరియు విశిష్ట అతిధులగా లయన్‌వేలూరిసూర్యనారాయణ,లయన్ డాక్టర్‌పి.ఎస్. శర్మ,.శ్రీనివారెడ్డిహజరయి నారు. ఈకార్యవర్గాన్ని లయన్ డి.వి.ఎస్. రాజు ప్రమాణస్వీకారం చెయించడం జరిగింది. ప్రమాణస్వీకార అనంతరం లయన్ రవణం వేణుగోపాలరావు మాట్లాడుతూ తన పదవికాలంలో లయన్స్ క్లబ్ ద్వారా పలుసేవాకార్యక్రమాలు నిర్వహించి లయన్స్ క్లబ్ అభ్యున్నతికి కృషి చెస్తాను అని తెలిపారు.

## కాకినాడ జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ అధికారిగావిక్రాంత్ పాటిల్ నియతులయ్యారు. ఈ మేరకు పాటిల్ బుధవారం కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరంవిలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌మాట్లాడుతూతాను ఎస్పీగా పార్వతీపురం మన్యం జిల్లా నుంచి బదిలీపై కాకినాడకు వచ్చానన్నారు. మహిళల సమస్యలను తన దృష్టికి వస్తే వాటిని పరిష్కరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. అలాగే బెట్టింగులు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదంటూ హెచ్చరించారు. కాకినాడ జిల్లా ప్రజల నుంచి పోలీసులకు ఎటువంటి సలహాలు ఇచ్చిన వాటిలో మెండుగా ఉంటే స్వీకరిస్తామని చెప్పారు. కింది స్థాయి సిబ్బంది నిరంతరం ప్రజారక్షణ గురించి పని చేయాలని సూచించారు డ్రగ్స్, గంజాయి వంటి వాటిని అరికట్టడానికి ప్రజలు సహకరించాలని ఎస్పి విక్రాంత్ కోరారు .ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి ఎం.వి. భాస్కరరావు, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, ఎస్ఐబి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


**Kakinada Municipal Corporation**

'e' Procurement Notification

Roc. No. 3614/2024/E2, Dt : 17-07-2024

Tenders invited through ap e procurement platform for 12 works with an estimated contract value of Rs.54,35,468/- from the eligible contractors in the following manner.

Twelve Works for an amount of Rs.54,35,468/-

Last date and time for downloading bid documents : 26.07.2024 upto 02:00 PM

Last date and time for submission of bids : 26.07.2024 upto 02:30 PM

Tender inviting Authority :
Commissioner, Municipal Corporation, Kakinada.
Mail : kkd_mplcorp@yahoo.com
Call Centre Phone : 0884-2357722

Further details can be seen at 'e' procurement market place @www.apeprocurement.gov.in

Yours faithfully,
Sd/- Jallepalli Venkata Rao,
Commissioner,
Municipal Corporation, Kakinada


## డ్రైనేజీలను ఆక్రమిస్తే ఎలా?

- తక్షణమే ఆక్రమణలు తొలగించండి
- ఆక్రమణదారులకు కమిషనర్ ఆదేశం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** డ్రైనేజీలపై సిమెంట్ స్లాబ్‌లు వేసి ఆక్రమిస్తున్న తీరుపై కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు అసహనం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మిలిటరీ రోడ్డులోని చీడిలపోర డ్రైన్, డి-మార్ట్ ప్రాంతంలోని డ్రైనేజీల వద్ద జరుగుతున్న పూడిక తీత పనులను పర్యవేక్షించారు. చీడిలపోర వద్ద ప్రధాన డ్రైనేజీలో గుర్రపుడెక్క పేరుకుపోవడాన్ని గుర్తించి రెండుమూడురోజుల్లోతొలగింపునకు చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. అలాగే డి-మార్ట్ ప్రాంతంలోకొంత మంది డ్రైనేజీలపై సిమెంట్ స్లాబ్‌లువేయడంపైఆయనమండిపడ్డారు. చేసిన ఆక్రమణలు, వాటిపై ఏర్పాటు చేసిన సిమెంట్ స్లాబ్ లను ఒకటి రెండు రోజుల్లో స్వచ్ఛందంగాతొలగించుకోవాలనిస్పష్టంచేశారు. లేనిపక్షంలో నగరపాలక సంస్థ తరపున తొలగించి అందుకు అయ్యే ఛార్జీలు వసూలు చేస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూడిక తీత పనుల ప్రగతిని ఆయన పర్యవేక్షించారు.

**నమ్మ టాయ్‌లెట్స్‌పరిశీలన..**సర్పవరంజంక్షన్‌లోనినమ్మ టాయ్‌లెట్స్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు బుధవారం పరిశీలించారు. వీటినిర్వహణనుమెరుగుపరిచేందుకుచర్యలు తీసుకోవాలని ఆయన ప్రజారోగ్య విభాగాన్ని ఆదేశించారు. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలోఉన్న నమ్మటాయిలెట్స్‌నుప్రజలు వినియో గించుకునేలా అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఆయనవెంటడీసీపీహరిదాస్, ఎం.హెచ్.ఓ. డాక్టర్ పృథ్వీ చరణ్, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ సత్తెప్ప నాయుడు, ఇతర సిబ్బంది ఉన్నారు.

# ఇకపై చేతలే..

- అక్రమ మైనింగ్ మాఫియాపై కలెక్టర్ కన్నెర్ర
- బుధవారం రెవెన్యూ, గనులు, విజిలెన్స్, పోలీస్ శాఖల అధికారులతో కలెక్టర్ పరిశీలన

మీకు ఇదే లాస్ట్ వార్నింగ్.. ఇకపై చేతలే ఉంటాయి.. మరోమారు గండేపల్లి మండలం సూరం పాలెం దగ్గర ఉన్న రామేశంపేట, గుండ్లమెట్ట అక్రమ మైనింగ్ జరుగుతుందని ఫిర్యాదు వస్తే మీఅందరిపై తక్షణం చర్యలు తీసుకుంటాం.. ఇంతదారుణంగా తవ్వుకుపోతుంటే మీరంతా ఏం చేస్తున్నారు... ప్రజల నుంచి ఫిర్యాదులువస్తున్నపట్టించుకోరా. . ఎంతమేర అక్రమ మైనింగ్ జరిగిందో లెక్కలు తీయండి.. నిర్ధారణ చేయండి... జరిగిన వ్యవహారాలపై ఏంచేయాలో అది చేస్తాం... అంటూ కలెక్టర్ షాన్ మోహన్ రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులను హెచ్చరించారు.

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :





అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి హెచ్చరించారు. బుధవారం గండేపల్లి మండలం, సూరంపాలెం దగ్గర ఉన్న రామేశంపేట గుండ్లమెట్ట ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్.. రెవిన్యూ, గనులు, విజిలెన్స్, పోలిస్ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. గుండ్లమెట్ట ప్రాంతంలో క్వారీలో ఎంతవరకు తవ్వకాలు జరిగినాయి, అసైన్డ్, జిరాయితీ భూముల వివరాలు, గతంలో ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు, అక్రమంగా తరలిస్తున్న మైనింగ్ వంటి వివారాలను జిల్లా కలెక్టర్..అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ జిల్లాలో గండేపల్లి, ప్రత్తిపాడు, రౌతులపూడి మండలాల్లో అనుమతులు ఉన్న క్వారీలతో పాటు అనుమతులు లేని క్వారీలలో కూడా అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనికి సంబంధించి గత రెండు రోజులుగా కొన్ని వాహనాలను సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఇసుక కోసం పకడ్బందీగా ఎలా వ్యవహరిస్తున్నామో గ్రావెల్ తవ్వకాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. గండేపల్లి మండలానికి సంబంధించి గుండ్లమెట్ట ప్రాంతంలో 234 ఎకరాలకు గాను 216 ఎకారాలు అసైన్డ్ భూములు, మిగిలింది జిరాయితీ భూములుగా ఉన్నాయన్నారు. 2021-22 సంవత్సర వరకు 3.45 లక్షల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తవ్వకాలకు అనుమతి ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పనులకు మినహా ఇతర పనులకు గ్రావెల్ తవ్వకాలను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేంతవరకు ఎటువంటి మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించడానికి వీలులేదని, అక్రమంగా గ్రావిల్ తవ్వకాలను నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. రెవిన్యూ, గనులు, విజిలెన్స్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గనుల శాఖ డీడీ ఈ.నరసింహారెడ్డి, జిల్లా విజిలెన్స్ నిఘా విభాగాం సురేష్ రెడ్డి, గండేపల్లి, పెద్దాపురం తహసీల్దార్లు జె.చిరంజీవి, ఎస్.శ్రీనివాస రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**లింక్ దస్తావేజు పోయినది**

నా క్లయింటు దొంగల సతీష్‌కుమార్, S/O వెంకన్న, R/O కొమరిపాలెం, తూ॥గో॥జిల్లా, వారి తాలూకు ఒరిజినల్ లింక్ దస్తావేజు 1789 / 2006, Dt.15-6-2006, SRO, బిక్కవోలు నెంబర్లు గలలింక్ దస్తావేజు ది.15-6-2024వ తేదీన నా క్లయింటు ధవళేశ్వరం గల్స్ హైస్కూల్స్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ధవళేశ్వరం గల్స్‌హైస్కూల్స్ నందు పడిపోయినది. కనుక ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చ వలసిందిగా కోరుచున్నాము.

**దాసరి సంజయ్ గుప్తా,**
అడ్వకేట్,డో.నెం.9-25-8,
గుండువారి వీధి,మెయిన్‌రోడ్డు,రాజమండ్రి,
తూర్పుగోదావరి జిల్లా,ఎ.పి.,
సెల్ : 93914 73714

## వెంకన్న ఆలయంలో బండారు తనయులు ప్రత్యేక పూజలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయులు బండారు సందీప్, సంజీవ్ లు బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, పలువురు టిడిపి నాయకులు బండారు తనయులకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో వేద పండితులు బండారు సంజీవ్, బండారు సందీప్ లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉప కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న కాకినాడ ఎస్పి విక్రాంత్ పాటిల్





**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్య నారాయణస్వామి దేవస్థానానికి దర్శనార్థం కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవార్లకు విక్రాంత్ పాటిల్ ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం ఏఈఓ దామోర్ల కృష్ణారావు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఎస్పీతో పాటు స్థానిక ఎస్సై కిషోర్ బాబు ఉన్నారు.

### రాష్ట్రస్థాయి మోడరన్ పెంటాథలాన్ ఛాంపియన్ షిప్‌లో

# మొదటి స్థానం సాధించిన కాకినాడ జిల్లా క్రీడాకారులు






**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలోజరిగిన 8వరాష్ట్రస్థాయిమోడరన్‌పెంటాథలాన్ ట్రయాథలాన్ , బయాథలాన్ ఛాంపియన్‌షిప్-2024 పోటీలలో భాగంగా 2వ రోజు బయాథిల్ క్రీడలను నిర్వహించి అనంతరం రెండు విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అసోసియేషన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ అధ్యక్షతన ముఖ్య అతిథుల చేతులమీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోడరన్‌పెంటాథలాన్‌రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా డిఎస్‌డిఓ బి.శ్రీనివాస కుమార్, గౌరవ అతిథిగా అలయన్స్ క్లబ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అల్లై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ గెలిచిన క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే క్రీడల్లో పాల్గొని మెడల్స్ సాధించలేదని నిరాశ చెందవద్దని, క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళినప్పుడు విజయం వరిస్తుందని అన్నారు. అలాగే ఈ క్రీడలు నిర్వహించడానికి సహకరించిన డిఎస్‌ఏ చీఫ్ కోచ్ శ్రీనివాస కుమార్‌కి అభినందనలు తెలియజేశారు. డి.ఎస్.డి.ఓ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ మోడరన్ పెంటాథలాన్ చాలా కష్టతరమైన ఆట అని, ఇందులో పాల్గొన్న క్రీడాకారులు అందరు ఎంతో దృఢంగా ఉండాలని, ఇప్పుడిప్పుడే ఈ క్రీడకు ప్రాముఖ్యం బాగా పెరుగుతుందని, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు గ్రామస్థాయిలో ఈ క్రీడలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని, గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం క్రీడాకారులు ఎక్కువగా పాల్గొన్నారని అన్నారు.

ఈ క్రీడల్లో కాకినాడ జిల్లా క్రీడాకారులు అన్ని విభాగాల్లోనూ 25 మెడల్స్ సాధించి జిల్లాకు మొదటి స్థానం, ద్వితీయ స్థానంలో విశాఖపట్నం జిల్లా, మూడవ స్థానంలో గుంటూరు జిల్లాలు నిలిచాయి. ఈకార్యక్రమంల డిస్ట్రిక్ట్ స్కూల్‌గేమ్స్ సెక్రటరీ బి.వి.వి.ఎస్.వి ప్రసాద్, డీఎస్ఏ కోచ్ అప్పల నాయుడు, అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు జగన్,శ్రీహరి,ఈవెంట్‌ఆర్గనైజింగ్‌సెక్రటరీవనుం ఉపేంద్రనాథ్, స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు అల్లైపెంకే గోవిందరాజు, డి.సి.ఎస్. అల్లై కిరణ్ కుమార్, ఆర్‌సి అల్లై దుర్గా సముద్ర, జడ్.సి. అల్లై లక్ష్మీ నాగేంద్ర, గాలి రవికృష్ణ, అల్లై ఎం.గణేష్, చంద్రశేఖర్, కరుణ, డిసిటి డాక్టర్ కృష్ణ ప్రసాద్, సూర్య పాల్,రాయపురెడ్డి బాబి,పెంకెశివ,డి.ప్రసన్న కుమార్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## అనపర్తి ప్రెస్ క్లబ్ నూతన భవనాన నిర్మాణానికి కృషి

### -ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు జర్నలిస్టులని, అటువంటి మీడియా ప్రతినిధులు సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి మీడియా ప్రతినిధులు మరెంత కృషి చేయాలని అనపర్తిఎమ్మెల్యేనల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం అనపర్తిలో అనపర్తి నియోజకవర్గం ప్రెస్‌క్లబ్ ఏపీయూడబ్ల్యూజే కార్యాల యాన్ని ఆయన ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1998లో తన తండ్రి మాజీ ఎమ్మెల్యే దివంగత నల్లమిల్లి మూలారెడ్డి మీడియా ప్రతినిధులకు కార్యాలయం ఉండాలనే సంకల్పంతో అప్పటి సర్పంచ్ నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో అనపర్తి ప్రెస్ క్లబ్ ఏర్పడిందన్నారు.తర్వాతక్రమంలోఅనపర్తి ప్రెస్ క్లబ్ రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులుసాధిస్తూరాష్ట్రంలోనే మంచి గుర్తింపును సాధించిందన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రెస్ క్లబ్ ను మూత వేసి మీడియా ప్రతినిధులకు నిలువ నీడ లేకుండా చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఎన్డీఏ కూటమిమీడియాకు అందించాల్సినగౌరవమర్యాదలను అందిస్తుం దని అనపర్తిలో ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే మీడియాకు హామీ ఇచ్చారు.ఈసందర్భంగా అనపర్తి నియోజకవర్గం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కర్రి శ్రీనివాస్‌రెడ్డిబుజ్జి అనపర్తి నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సత్తి శ్రీనివాసరెడ్డిమహాన్యూస్ ఎమ్మెల్యే నల్లమిల్లిరామకృష్ణారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు సిరసపల్లి నాగేశ్వరరావు తమలంపూడి సుధాకర్ రెడ్డి శివరామ కృష్ణంరాజు మర్రెడ్డి శ్రీనివాసరావు రావాడ నాగు, నాయకులు మల్లిడి శ్రీనివాసరెడ్డి కొవ్వూరు వెంకట రామారెడ్డి గొలుగూరి భాస్కర్ రెడ్డి మామిడి శెట్టి శ్రీను కర్రి వెంకట రామారెడ్డి సత్తి దేవదానం రెడ్డి నూతిక బాబురావు ఒంటిమి సూర్య ప్రకాష్ కర్రి శేషారత్నం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణే మా జయం



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మహిళలకు రక్షణ కావాలంటే పోలీస్ శాఖ ప్రజలకు సరైన రక్షణ ఇవ్వాలని పెద్దాపురం డిఎస్పి శ్రీలత కు మారి అన్నారు.జగ్గంపేట మండల పరిధిలోని కాట్రావులపల్లి గ్రామ ంలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాట్లులో భాగంగా బుధవారం ఆమె ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యధిక కేసులు కాట్రావులపల్లి గ్రామం నుంచి ఎక్కువ రావడంతో కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళను కాబట్టి మహిళా ఒక్క రక్షణ ఎందుకు అవసరమో తనకి పూర్తిగా తెలుసు అన్నారు ఈజ్ టీచింగ్ గ్రామాలలోని మహిళలకు సంబం ధింత ప్రజలకు ఇటువంటి హాని జరగకుండా ఉండటం కోసం అవుట్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు అవగాహన చేసుకుని ఏటువంటి కేసులలోనూ ఇరుక్కోకుండా సర్వనువత్తగల గ్రామంగా రూపుదిద్దాలని అందుకు గాను సంబంధిత పోలీసులకు మద్దతునివ్వాలన్నారు. పోలీస్ అవుట్ పోస్ట్‌లో జగ్గంపేట పోలీస్ స్టేషన్ నుంచి ప్రతిరోజు ఇరువురు స్టాఫ్ ఏ ఎస్ ఏ.యాడ్ కానిస్టే బుల్ స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొన్ని రోజుల తర్వాత పోలీస్ అవుట్ పోస్ట్‌ను ఎత్తివేయడం జరుగుతుందని ఆ అవకాశాన్ని ప్రజలు ఉపయో గించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, గండేపల్లి రామకృష్ణ, ఏఎస్ఏ నూకరాజు, పోలీస్ సిబ్బందిసర్పంచ్‌సుగుణరావు,సీతారామయ్యగ్రామస్తులు పాల్గొన్నారు.

### మరిడమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతు న్నాయి. దీనిలో భాగంగా బుధవారం తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శిం చుకుని మొక్కుబడులు సమర్పించుకోవడం జరిగింది. దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ్మోహనరావు, ఛైర్మన్ చింతపల్లి బ్రహ్మజీల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూలైన్ల ఏర్పాటు, క్యూలైన్‌లో భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, చిన్న పిల్లలకు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో పాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే శానిటేషన్ సిబ్బందితో దేవ స్థానం ఆవరణలో మరియు పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం జరిగింది. పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్(నాని),రాయ విజయ్ కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలుక్రాంతివీర్, లోవ, శివ ఉన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు ఆదిలక్ష్మీ సందర్శించారు.వీరితో పాటు ఎంఇఓ ప్రభాకరశర్మ, స్కూల్ అసిస్టెంట్ టి.రామలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ బాలల హక్కుల పరిరక్షణ నిమిత్తమై కమీషన్ సభ్యులు వివిధ పాఠశాలల్లో సందర్శిస్తున్నరని, అందులో భాగంగా ఈ విద్యాలయంకి వచ్చి విద్యార్థులతో మాట్లాడి, వారి సమస్యలను నిర్భయంగా చెప్పే విధంగా కమీషన్ సభ్యురాలు రామ లక్ష్మీ అవగాహన కల్పించారు. అదే విధంగా పిల్లల హక్కుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవోదయ వైస్ ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య, ఉపాధ్యాయులు జగన్మోహనరావు, ఆర్.సత్య నారా యణ,ఎన్‌సిసిఆఫీసర్‌ఎస్.సత్యనారాయణ,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ జనని ట్రాన్స్‌మిల్లర్... బరితెగించి అక్రమాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సూర్య బ్యూరో**

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం కొప్పవరం గ్రామ పరిధిలో ఇస్కాన్ టెంపుల్ దగ్గర శ్రీ జననీ ట్రాన్స్‌మిల్లర్ పేరుతో రెడీమిక్స్ ప్లాంట్ అక్రమ కట్టడాలకు కేరాఫ్‌గా మారింది. ఇప్పటికే ఎన్నోసార్లు ఆ ప్లాంటుపై ఫిర్యాదులు ఇచ్చినా గత వైసీపీ ప్రభుత్వ పెద్దల అండతో బెదిరింపులకు దిగడం, అధికారులను భయపెట్టడం లాంటివి చేసి.. బరితెగించి అక్రమాలకు పాల్పడినట్లు చెబుతున్నారు. సుమారు 6000 గజాలకు పైగా ప్లాంట్ కోసం వినియోగిస్తున్నారు. గత గుడా, నేటి కుడా నుంచి ఎటువంటి నిర్మాణ అనుమతులు పొందకుండా ప్లాంట్‌ను ప్రారంభించారు. దీంతో పంచాయితీ అధికారులకు సంబంధం లేనివిదంగా ఇక్కడి పరిస్థితి తయారు చేశారు. యధేచ్ఛగా అక్రమాల వ్యవహారం నిర్వహిస్తూ, పంచాయతీకిట్యాక్స్ కింద చిల్లిగవ్వ కూడా చెల్లించడంలేదు.ఇదేంమని అధికారులు అడిగితే బెదిరింపులు చేయడం, భయపెట్టడం వీరికి వెన్నతో పెట్టిన విద్యగా చెబుతున్నారు. ఎంతోమంది కార్మికులు పనిచేస్తున్నా రక్షణ ,భద్రతా చర్యలు కనీసం చేపట్టకపోవడం వీరికే చెల్లింది. కార్మిక చట్టాల ప్రకారం ల్కెసెన్స్‌లు తీసుకున్నాం లేదోకూడా తెలియచేయడం లేదని కార్మికశాఖ అధికారులు.అదేవిధంగా ఈ ప్లాంట్ నుంచి వాయు కాలుష్యం భారీగా వస్తుందట. వీరికి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ నుంచి ఎన్ఓసీ, ప్లాంట్ నడపడానికి అనుమతులు ఇచ్చారో లేదో కూడా సంబంధిత అధికారులు తెలియదని చెప్తున్నారు. పని చేస్తున్న కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ అందిస్తున్నారా, ఇన్సూరెన్స్ పాలసీలు కట్టారా లేదో కూడా అధికారులకు తెలియదట. ఇంత స్థాయిలో గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని అన్ని శాఖల అధికారులను ఈ యాజమాన్యం బెదిరించి భయపెట్టినట్లు చెబుతున్నారు. ఇందులో ఎంతవరకు నిజం ఉందో డబ్బుకు ఆశపడి యాజమాన్యం చెప్పినట్లు అధికారులు ఆడారో ఇప్పుడు నిగ్గు తేల్చాల్సి ఉంది.ఈ శ్రీ జననికి దగ్గరలోనే ప్రముఖ ఆధ్యాత్మిక దేవాలయం ఇస్కాన్ టెంపుల్ వుంది. నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో ఈ టెంపుల్‌కి వచ్చి భక్తిపారవశ్యంలో మునిగి చాలాసేపు అక్కడ ఉండి వెళుతుంటారు. శ్రీ జనని నుంచి వచ్చే సిమెంట్ దుమ్ము దూళితో కూడిన వాయుకాలుష్యంతో భక్తుల ఆరోగ్యం దెబ్బతింటుంది . చుట్టుపక్కల చెట్లు చనిపోతున్నాయి. నీళ్ళపై సిమెంట్ తేలుతుందట. శ్రీ జనని రెడీమిక్స్ కాంక్రీట్ ప్లాంట్ బిఎంసి చట్టం 1888, వాయు నివారణ కాలుష్య నియంత్రణ చట్టం 1981, పర్యావరణ పరిరక్షణ చట్టం 1981కి విరుద్ధంగా నిర్వహిస్తున్నారని... పెద్దయెత్తున ప్లాంట్ నుంచి సిమెంటు ధూళి, వాయు కాలుష్యం వస్తుందని భక్తులు, ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా కుడా, కార్మికశాఖ, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, గ్రౌండ్ వాటర్ బోర్డు, ఇఎస్ఐ, పిఎఫ్ శాఖల అధికారులు కళ్ళు తెరిచి చట్టప్రకారం కార్మికులకు చెయ్యాల్సిన న్యాయం చెయ్యాలని, ప్రభుత్వానికి కట్టాల్సిన ట్యాక్స్ ను జమ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## రక్షణ లేని జీవితాలు

**శ్రీ జనని ట్రాన్స్‌మిల్లర్‌లో కనీస జాగ్రత్తలు కరువు**

- **పనిచేసే కార్మికుల ప్రాణాలకు విలువ లేదా ..!**
- **ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి**
- **అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్న యాజమాన్యాలు**
- **కంపెనీల నిర్లక్ష్యంపై చట్టపరమైన చర్యలు శూన్యం**
- **సేఫ్టీ పరికరాలు లేక గాల్లో కలుస్తున్న ప్రాణాలు**

శ్రీ జనని ట్రాన్స్‌మిల్లర్‌తోపాటు చాలా ఇండస్ట్రీల్లో కార్మికులకు రక్షణ లేకుండాపోతోంది.. ముఖ్యంగా కాకినాడ రూరల్, పెద్దాపురం చుట్టూ ఉన్న పరిశ్రమల్లో ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో విలువైన కార్మికుల ప్రాణాలు సమిధలుగా మారుతూ గాలిలో కలుస్తున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు బయటకు రాకుండా మేనేజ్ చేసి ఎంతో కొంత పరిహారం రూపంలో అందజేసి చేతులు దులుపుకుంటున్నారు. కార్మికశాఖ పట్టించుకోకపోవడంతో యాజమాన్యం ఆటలు సాగుతున్నాయి. మంగళవారం శ్రీ జననీ ట్రాన్స్‌మిల్లర్ లో నాన్ టెక్నికల్ కార్మికుడు సత్యసాయి బడి నుజునుజైన సంఘటన గురించి అందరికీ తెలిసిందే.. ముక్కుపచ్చలారని 17, 18 సంవత్సరాల యువకుడు బుర్ర సత్యసాయి శ్రీ జననీ రెడీ మిక్స్ ప్లాంట్ మిషన్ ఆపరేటర్, యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా మిల్లర్‌లో పడి శరీరం నుజ్జు నుజ్జయి ఘోర నరకాన్ని అనుభవించి అక్కడికక్కడే చనిపోయాడు. రెడీ మిక్స్ ప్లాంట్‌లో కాంక్రీట్ మిక్సర్‌ను బుర్రా సత్యసాయి (17) శుభ్రం చేస్తుండగా నిర్లక్ష్యంగా మిషన్ ఆన్ చేయడంతో మిక్సర్ ఆన్ అయ్యి కార్మికుడు సత్యసాయి శరీరం ఇరుక్కుని నుజ్జు నుజ్జయి చనిపోయాడు. కార్మికుల భద్రతకు యాజమాన్యం చేపట్టిన చర్యలు సున్నాగా తెలుస్తుంది. కార్మిక భీమా గాని, ఇఎస్ఐ, పిఎఫ్ తదితర సౌకర్యాలు లేనే లేవు. ఇంత నిర్లక్ష్యం వహించిన యాజమాన్యం చనిపోయిన యువ కార్మికుడి భవిష్యత్‌ని చేజేతులా నలిపేసింది. నిజంగా యువకుడికి నష్టపరిహారం ఇవ్వాల్సివస్తే కనీసం అతని వయస్సు పని చేయగల సత్తాను బట్టి రూ.30 లక్షలకు పైగా ఇవ్వాలి. కానీ రూ.పది లక్షలతో యాజమాన్యం చేతులు దులిపేసుకుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు వాపోతున్నారు.

### ప్రభుత్వ నిబంధనలు పాటించని

# నారాయణ జూనియర్ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి








### - ఎస్.ఎఫ్.ఐ.

**కాకినాడ, మేజర్ న్యూస్** భారతదేశ ఆచార సంప్రదాయాలకు నిలయం. అందులో భాగంగానేమే17వ తేదీన మొహరం సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు పబ్లిక్ సెలవును ప్రకటించింది. విద్యాశాఖకూడాప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలకు మొహరం సందర్భంగాసెలవుప్రకటించింది.కానీకాకినాడ గుడారి గుంటలో ఉన్న నారాయణ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా కళాశాల విద్యార్థులకు క్లాసులు నిర్వహించడం జరిగింది. నారాయణ జూనియర్ కళాశాల ప్రభుత్వ నిబంధనలతో విరుద్ధంగా కళాశాల నెరవేస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గం అని ఎస్ఎఫ్ఐ మండిపడింది. గతంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులకు అదే కళాశాలలో సెలవు రోజుల్లో నిర్వహిస్తున్నారని వినతి పత్రం ఇచ్చినా పట్టించుకోకుండా ఉండడంతో నేడు కూడా మొహరం పండుగ సందర్భంగా ఇచ్చేటువంటి సెలవును కూడా నారాయణ జూనియర్ కాలేజీ పాటించకుండా విద్యార్థులకి క్లాసులు నిర్వహించడం దుర్మార్గం. క్లాసులను బాయ్ కట్ చేయాలని విద్యార్థులందరినీఇంటికి పంపిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై, కార్యకర్తలపై కళాశాల యాజమాన్యం దురుసుగా ప్రవర్తించి మీరు రౌడీల్ల వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులపై మాటలు విసిరారు. నారాయణ యాజమాన్యం ఆలోచించాలి భగత్ సింగ్, రాజ్‌గురు, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ ఆశయాలతో నడిచేటువంటి ఎస్ఎఫ్ఐ నాయకులు రౌడీలంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం వెనక అధికారుల అండదండలా లేక యాజమాన్యానికి ప్రభుత్వం అండగా ఉందా అని విమర్శించారు. సెలవు రోజుల్లో కళాశాలలో నడపకూడదని నిబంధనం ఉన్నా నిబంధనలకు విరుద్ధంగా కళాశాల నిర్వహించడమే కాకుండా వాటిని ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ నాయకులను రౌడీలనడం దుర్మార్గమని అన్నారు.నారాయణ జూనియర్ కళాశాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని,నారాయణ జూనియర్ కళాశాలలో గుర్తింపును రద్దు చేయాలని,నారాయణ జూనియర్ కళాశాల పేరుతో నడిచేటువంటి అన్ని కళాశాలపై విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేసి నారాయణ జూనియర్ కళాశాల ప్రభుత్వ నిబంధనలు ఏ విధంగా పాటిస్తుందో విద్యా శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మణికంఠ, కాకినాడ నగర అధ్యక్ష కార్యదర్శిలు సంజాయి,వాసుదేవ్, ఎస్ఎఫ్ఐ నాయకులు జైరాం, అభిషేక్, ఆదర్మ కార్తిక్,వంశీ, విశాల్, విపిన్ కుమార్ పాల్గొన్నారు.

## విజయసాయి వ్యాఖ్యలపై నిరసన తెలిపిన జర్నలిస్టులు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మహా న్యూస్ చైర్మన్ ఎండి వంశీ పై రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అనపర్తి నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే సభ్యులు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నుండి దేవి చౌక్ వరకు మీడియా ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసాయి వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న విజయసాయిరెడ్డి జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. వైసిపి పార్టీలో నిరక్షరాస్యుడైన పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటువంటి వ్యాఖ్యలు చేసిన పెద్ద పట్టింపు ఉండేది కాదని, కానీ ఉన్నత విద్యావంతుడు పెద్దల సభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం దారుణమని అన్నారు. రాజ్యసభలో ఇటువంటి వ్యక్తులు సభ్యులుగా ఉండటం బాధాకరమని విజయ సాయిని రాజ్యసభ నుండి బహిష్కరించాలని ఆయన రాజ్యసభ చైర్మన్ కోరారు. అనంతరం మీడియా ప్రతినిధులు స్థానిక పోలీస్ స్టేషన్లో మహా న్యూస్ ఎండి వంశీని దుర్భాషలాడిన ఎంపీ విజయసాయి రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజే సభ్యులతోపాటు అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి సత్తి వీర్రెడ్డి

### - ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి, ప్రజల హృదయాల్లో నిలిచిన వ్యక్తి వీర్రెడ్డి అని, విలువలతో కూడిన రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం స్వర్గీయ సత్తి వీర్రెడ్డి అని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రామవరం ఉప సర్పంచ్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సత్తివీర్రెడ్డి జయంతి సందర్భంగా రామవరం గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న సత్తి వీర్రెడ్డి కాంస్య విగ్రహానికి వీర్రెడ్డి కుటుంబ సభ్యులు, పలువురు ప్రజా ప్రతినిధులు, వీర్రెడ్డి అభిమానులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మనం చేసే రాజకీయాలలో గెలుపు ఓటమిల ప్రధానం కాదని, విలువలతో కూడిన రాజకీయ చేస్తే భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తామని అన్నారు. వీర్రెడ్డి నీటి సంఘం అధ్యక్షుడిగా పొలమూరు నీటి వినియోగదారుల సంఘం పరిధిలో గ్రామ రైతుల సంక్షేమం,అభివృద్ధికోసం కృషి చేయడమే కాకుండా ఆయన భార్య సత్తి వెంకాయమ్మ ఎంపీటీసీగా గ్రామ సర్పంచ్ గా రామవరం గ్రామ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం గౌతమి సంస్థ అధినేత సత్తి రామకృష్ణారెడ్డి, వై ఎస్ ఆర్ సి పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి, కాకినాడ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ సత్తి రామారెడ్డి, అనపర్తి ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఆడాడి చిన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సత్తి వెంకయ్య మ్మ, ఎంపీటీసీ గొలుగూరి గౌతమి వీర్రెడ్డి అభిమానులు, వై ఎస్ ఆర్ సి పి నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందచేసిన ఎస్పీ నరసింహ కిషోర్



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి వారిని స్థానిక కలెక్టర్ విడిది కార్యాలయంలో బుధవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి.నరసింహ కిషోర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందచేసారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన నరసింహ కిషోర్ ను కలెక్టర్ అభినందించారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, తదితర పలు అంశాల పై చర్చించడం జరిగింది.

## ఖండవల్లి పంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు





పెరవలి, మేజర్ న్యూస్ : ఖండవల్లి గ్రామపంచాయతీ ఏరియాలో జూలై 17వ తేదీ బుధవారం గ్రామం మొత్తం జంగల్ క్లియరెన్స్ ట్రైన్‌లో సిల్క్ తీయటం కలుపు మందు పిచికారి వంటి పారిశుధ్య పనులు ముమ్మరంగా జరిగాయి. ఖండవల్లి మేజర్ పంచాయతీ గ్రామం కావడంతో గత రెండు రోజులుగా ఈ పారిశుధ్య పనులు కొనసాగుతూనే ఉన్నాయని గ్రామపంచాయతీ కార్యదర్శి ఆకుల లక్ష్మీనారాయణ మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. అధిక వర్షాలకు తోడు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పారిశుధ్య పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలియజేశారు. గ్రామంలో రోడ్లు వెంబడి బ్లీచింగ్ పౌడర్ వెదజల్లి పరశురాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు. ఖండవల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పులిదిండి నాగరాజు వైస్ సర్పంచ్ అతికాల కృష్ణమ్మ ల ఆదేశాలతో గ్రామపంచాయతీ సిబ్బంది మొత్తం ఈ పారిశుధ్య పనుల్లో నిమగ్నమై ఉన్నారు.











## తొలి ఏకాదశి పూజలు - ఆలయాలు కిటకిట





కాకినాడ,మేజర్ న్యూస్:హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి. దీనినే శయన ఏకాదశి అని పిలుస్తారు. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం కావడంతో జిల్లాలోని అన్ని వైష్ణవ క్షేత్రాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. వేకువఝాము నుంచి ఆలయాలు కిటకిట లాడాయి. విష్ణుమూర్తి రాక్షస సంహారం అనంతరం నాలుగు నెలలు విశ్రాంతి తీసుకునేందుకు ఇదేరోజు పాలకడలిపై శయనించేందుకు వెళ్లారని పురాణేతిహాసాల్లో చెప్పబడింది. నేటి నుంచి నాలుగు నెలలు చాతుర్మాస దీక్షలు కూడా ప్రారంభమయ్యాయి. ఈరోజు నుంచే హిందువుల పండుగల పరంపర మొదలైంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ఆలయాలకు భక్తులు బారులు తీరారు. రహదారులన్నీ ఆలయా లకే దారితీస్తున్నాయి. అన్ని ఆలయాలలో దేవాదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తుల రద్దీకి తగిన విధంగా వసతులు సమకూర్చి ంది. హరినామస్మరణతో జిల్లా మార్మోగిపోతోంది.అన్నవరం సత్యనారా యణ స్వామి, పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ స్వామి, తాటిపర్తి అపర్ణాదేవి, కాకినాడ గాంధీ నగర్,వెంకట్‌నగర్,జగన్నాధపురంలోని వెంకటేశ్వర స్వామి, అదేవిధంగా జగన్నాధపురంలోని మరో వైష్ణవక్షేత్రం విష్ణాల యం, వాడపల్లి వెంకటేశ్వరస్వామి,అప్పనపల్లి బాలబాలాజీ స్వామి,అంతర్వేది, పుటకొండ,కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి, తొలితిరుపతి శృంగారవల్లభ స్వామి, సర్పవరం భావన్నారాయణ స్వామి, గొల్లల మామిడాడ సూర్య నారాయణస్వామి, లోవ, తలుపులమ్మ ఇలా అన్ని ఆలయాలలో తొలి ఏకాదశి పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ కే.సుబ్బారావు, డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయ రాజు,ఇన్స్పెక్టర్‌లు బాబు,ఫణీంద్రకుమార్‌లు పలు ఆలయాలు సందర్శించారు. ఈవోలు విశ్వనాథ రాజు, సౌజన్య, అల్లు వెంకటదుర్గాభవాని, వడ్డి శ్రీనివాసరావు, చిట్టావజ్జల నాగ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, వడ్డాది సత్తిబాబు,సత్యవాణి, యర్రావెంకటే స్వరరావు, ఎం.మురళీ వీర భద్రరావు,డి.శ్రీనివాసరావు, కే.తిరుమలరవితేజ,జె.సత్యనారాయణ, జొన్నాడ భీమశేఖర్,ఆర్.రాజేశ్వరరావు ఆలయాల్లో ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## వాడపల్లి ఆలయంలో సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు ప్రత్యేక పూజలు



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు, ఐఏఎస్ అధికారి బి.శ్రీనివాసరావు కల్యాణి దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలాగే దేవాదాయశాఖ గొల్లపూడి రీజియన్ జాయింట్ కమిషనర్ రత్న రాజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఉప కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పండితులు ఉన్నతాధికారులకు వేదమంత్రోచ్చారణతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు.

## 'భూపతిపాలెం' ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల







రంపచోడవరం, మేజర్ న్యూస్ : భూపతిపాలెం ప్రాజెక్టు నుండి దిగువకు సాగునీరు రంపచోడవరం ఎమ్మెల్యే ఎం.శిరీష దేవి భాస్కర్ బుధవారం విడుదల చేశారు. రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, భర్త, తెలుగు యువత అధ్యక్షులు విజయ భాస్కర్ స్థానిక భూపతిపాలెం ప్రాజెక్టు వద్ద బుధవారం ఉదయం జలాశయం అధికారులతో కలిసి పంట పొలాలకు దిగువకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ సాగులో ఉన్న ప్రాజెక్టులను అభివృద్ధి పరిచేందుకు జగన్ ప్రభుత్వం ఏమాత్రం చొరవ తీసుకోలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంపై ఏమాత్రం దృష్టి సారించలేదన్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రాజెక్టులను, ఆయకట్టులను ఏనాడు పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులను, ఆయకట్టులను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఆమె దుయ్యబట్టారు. జగన్ పాలన ఒట్టి మాటలు నీటిపై రాతలేగానే జగన్ ప్రభుత్వంలో ప్రాజెక్టులు పడకేసాయని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన పగ్గాలు చేపట్టిననాటి నుంచే పోలవరం ప్రాజెక్టును సందర్శించారని ఆమె అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలోనే ప్రాజెక్టు పనులు ముమ్మరంగా జరిగాయన్నారు. అంతేకాకుండా రైతులకు నీరందించే ఆయకట్టులు అభివృద్ధికి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశరన్నారు. రైతులు వ్యవసాయం బాగా చేసి రైతులు అధిక దిగుబడులు వచ్చి ఆర్థికంగా వృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈరోజు నుండి రైతులకు ఏ విధమైన సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటేషన్ నిర్వహణపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి



తాళ్లపూడి, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మంగళ వారం తాళ్లపూడి మండలం వేగేశ్వరపురంలో పర్యటనలో భాగంగా ఆదేశాలు మేరకు మెదర పేట కు చెందిన డ్రైయిన్ సమస్య చేపట్టి బుధవారం ఉదయాన్నే శుభ్రపరచడం జరిగింది. గ్రామ పంచాయతి కార్యదర్శి దీక్షితులు శ్రీనివాస్ జిల్లా యంత్రాంగానికి నివేదిక సమర్పించడం జరిగిందనీ ఎంపిడివో టీ బీ వి రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. డ్రెయిన్స్ లో మురుగుని నిరంతరం తొలగించాల్సి ఉందని పంచాయతీ పారిశుధ్య కార్మికులను ఆదేశించడం జరిగిందని తెలియచేశారు.

## జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ఐడి కార్డు ఉన్న జర్నలిస్టులకు వర్తింపజేయాలి

గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల హెల్త్ స్కీమును అక్రిడేషన్ పొందిన విలేకరులకే కాకుండా పత్రికా సంస్థలో పనిచేస్తున్న యాజమాన్యం జర్నలిస్టులకి మంజూరు చేసిన ఐడి కార్డు ఉన్న ప్రతిఒక్క విలేఖరికి ప్రభుత్వం జర్నలిస్టు హెల్త్ స్కీమ్ వర్తింపజేసేలా అవకాశం కల్పించాలని పిఠాపురం నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీలు చారిత్రాత్మక విజయం సాధించి ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరటానికి ప్రతి ఒక్క జర్నలిస్టు కృషి ఉందన్న మాట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పత్రికా ముఖంగా తెలియ జేయడం జరిగిందన్నారు.2014లో చంద్రబాబు హయాంలో ప్రతి ఒక్కరికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అక్రిడేషన్లు అవకాశం కల్పించారని, అనంతరం 2019 జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వం రాష్ట్రంలో కొలువుతీరి జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలు ప్రారం భించి, కొన్ని సంస్థలకే అక్రిడేషన్లు కేటాయించేలా పావులు కదిపార న్నారు. అప్పట్లో చిన్నాచితక పత్రికలలో పనిచేసే జర్నలిస్టు మిత్రు లకు అక్రిటేషన్లు అందలేదన్నారు.ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వార ధిగా జర్నలిస్టులుగా పని చేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క జర్నలిస్టుకి ఐడి కార్డు పై జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పేద జర్నలిస్టులకు ఎంతో ఉపయోగపడుతుంది, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందరికీ హెల్త్ స్కీమ్ అక్రిటేషన్లో అవకాశంకల్పించాలిఅనిజర్నలిస్టులుడిమాండ్ చేస్తున్నారు.

## పదవ తరగతి విద్యార్థులతో కిటకిటలాడిన ఎసిటి సైన్స్ సెంటర్



పెద్దాపురం, మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో గల ఎసిటి సైన్స్ సెంటర్ నందు భౌతిక శాస్త్రంలో రసాయన సమీకరణాలు పాఠ్యాంశంలోని ప్రయోగాలు చేయడానికి పెద్దాపురం, సామర్ల కోటలో గల వివిధ పాఠశాలల నుండి 150మంది పదవ తరగతి విద్యార్థులు హాజరయ్యారని నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోనసీమ జిల్లా టి.ఎస్.టీచర్స్ ఫోరం అధ్యక్షులు శ్రీ మూర్తి, విద్యార్థులకు భౌతిక శాస్త్రంలో మెళకువలు నేర్పించారు. ఈ సందర్భంగా పిసిసి క్లబ్ అధ్యక్షులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్, కృష్ణ, వీర్రాజు, సాహితీ, స్రవంతి, చల్లా విశ్వనాధం, శ్రీనివాస్, జనవిజ్ఞాన వేదిక నాయకులు అనంతరావు, శ్రీనివాస్‌ను మ్యాజిక్‌స్టార్ అవార్డు వచ్చిన సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి ఆర్గనైజర్ దేవత రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు, క్రాంతి, కృష్ణమూర్తి, వివిధ పాఠశాలల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, పూజిత, సూర్యశ్రీ, నేహ, లక్ష్మీ, రవికుమార్, సాయి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో విస్తృత స్థాయిలో పర్యటించిన కలెక్టర్ ప్రశాంతి

-గౌతమి గ్రంథాలయం, టౌన్ హాల్, దామెర్ల ఆర్ట్ గ్యాలరీ సందర్శన
-స్థానిక దర్శనీయ స్థలాలు, వాటి విశిష్టత పై పరిశీలన
-వాటికీ పూర్వ వైభవం కోసం కృషి చెయ్యాలి
-కలెక్టర్ ప్రశాంతి



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : రాజమహేంద్రవరంలో గుర్తింపు పొందిన, బహుళ ప్రాచుర్యం కలిగిన ప్రదేశాలను సందర్శించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. వాటి ప్రాశిస్థానికి తగిన గుర్తింపు కోసం కృషి చెయ్యడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నగరంలోని గౌతమి గ్రంథాలయం, టౌన్ హాల్, దామెర్ల ఆర్ట్ గ్యాలరీ లని సందర్శించి అక్కడి పరిస్థితు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, రానున్న 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరం లో పర్యాటక రంగం పరంగా, దర్శనీయ స్థలాలు గుర్తించి వాటి గుర్తింపు కోసం క్షేత్ర స్థాయిలో పర్యటించి అధ్యయనం చెయ్యడం జరిగిందన్నారు. గౌతమీ గ్రంథాలయ సందర్శన సమయంలో లైబ్రేరియన్ జి. శ్రీదేవి .... అక్కడ లభ్యతలో ఉన్న వివిధ పురాతన గ్రంథాలను చూపించడం జరిగింది. బ్రిటిషర్ మెకంజీ సంస్కృతం, తెలుగులో స్వయంగా రాసిన పుస్తకాన్ని, రాగి రేకుల ప్రతులను చూపించడం జరిగింది. ఇక్కడ ఉన్న రికార్డులు, పుస్తకాలు చూసిన కలెక్టర్ సందర్శకుల రిజిస్టర్ లో సంతకం చెయ్యడం జరిగింది. గౌతమీ గ్రంథాలయానికి పూర్వ వైభవం తీసుకుని రావడంతో పాటు మౌలిక సదుపాయాలూ, మానవ వనరుల అభివృద్ధి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందనీ, ఆమేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ఆర్డీఓ కార్యాలయ సమీపంలోని దామెర్ల ఆర్ట్ గ్యాలరీ ను సందర్శించారు. దామెర్ల ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శించిన వివిధ చిత్రాలను పరిశీలించి, వాటి యొక్క కళా నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరింతగా ఈ ఆర్ట్ గ్యాలరీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. గ్యాలరీ ఇన్చార్జి వి నాగేశ్వరరావు వివరాలు తెలుపుతూ ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4.30 వరకు సందర్శకులను అనుమతించడం జరుగుతుందని ప్రవేశం ఉచితమని ఆయన తెలిపారు.

## రోటరీ గోల్డ్ రధసారధిగా శ్రీకాంత్



కాకినాడ, మేజర్ న్యూస్ : రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులుగా శిష్ట్లా శ్రీకాంత్, కార్యదర్శిగా దామెర శ్రీకాంత్, కోశాధికారిగా పి.స్వరూప్‌రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసిస్టెంట్ గవర్నర్‌గా ధనసాగర్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పేపకాయల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా చార్మినార్‌వర్మ, సార్జంట్ ఎట్ ఆర్మ్‌గా కె.వి.టి.నారాయణరావు, క్లబ్ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శిగా పి.డి.జి. డా॥ఎస్.వి.ఎస్.రావు, క్లబ్ ట్రైనర్ మరియు లెర్నింగ్ ఫెసిలిటేటర్‌గా పి.పి. డా॥ టి.వి.బాలకృష్ణ, న్యూజనరేషన్స్ మరియు యూత్ సర్వీసెస్ చైర్మన్‌గా వడ్డాది వెంకట ఆదిత్య, ఒకేషనల్ సర్వీస్‌చైర్మన్ గా పి.పి.దాసరిసాయికృష్ణ హ్యాపీస్కూల్స్, రోటరాక్టు మరియు ఇంటరాక్టు చైర్మన్‌గా పి.పి.ఎస్.చిరంజీవి రెడ్డి, ఇంటర్‌నేషనల్ సర్వీసెస్ చైర్మన్‌గా పి.పి. డా॥ వాడ్రేవు రవి, 2025-26 సంవత్సరానికి ప్రెసిడెంట్ ఎలెక్టుగా డా॥ టి.వి.గోపినాధ్, ఐ.పి.పి.గా నరహరిశెట్టి రవికృష్ణ, రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్‌గా పి.పి.ఎన్. ఉదయభాను, రోటరీ వృద్ధాశ్రమ, గ్రాంట్స్ మరియు ప్రాజెక్టు కమిటీల చైర్మన్‌గా పి.పి.జి.వి.కృష్ణకుమార్, కార్యదర్శిగా ముంజులూరి విశ్వేశ్వరరావు, క్లబ్ సర్వీసెస్ చైర్మన్‌గా నెక్కంటి శ్రీనివాస్, ఆన్ టూల్స్ చైర్మన్‌గా పవన్ మాజేటి, పోలియోపల్స్ చైర్మన్‌గా పి.పి. డా॥ ఎస్.సిహెచ్.రామకృష్ణ, పబ్లిక్ ఇమేజ్ కమిటి చైర్మన్‌గా నల్లమిల్లి మాచారెడ్డి, మెంబర్‌షిప్ కమిటి చైర్మన్‌గా పి.పి.వెత్సా ఆనంద్, టిఆర్‌ఎఫ్ చైర్మన్‌గా పి.పి. జి.కె. శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

## మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి



చింతూరు, మేజర్ న్యూస్ : మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన విజయసాయి రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చింతూరు ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నిరసన కార్యక్రమం చేపట్టారు. విశాఖపట్నంలో మీడియా సమావేశంలో జర్నలిస్టులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం కార్యక్రమం చేపట్టారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్టును దుర్భాషలాడుతూ దూషించిన విజయసాయిరెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేయాలని, జర్నలిస్టు సంఘాలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, అధికారులు, నాయకులు జర్నలిస్టులపై భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే విజయసాయిరెడ్డిపై కేసు నమోదు చేయాలని చింతూరు అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా కు ఫిర్యాదు చేశారు. చింతూరు డివిజన్ కేంద్రంలో ప్రధాన రహదారి కూడలి వద్ద ముందుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి, విజయసాయి రెడ్డి పై కేసు నమోదు చేయాలి, జర్నలిస్టు సంఘాలకు క్షమాపణ చెప్పాలి అంటూ నినాదాలు చేశారు. మీడియాపై అనుచిత వ్యాఖ్యలు గాని, బెదిరించడం గాని, దాడులు గాని జరగకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతూరు మండల ప్రింట్ మీడియా రిపోర్టర్లు, సీనియర్ పాత్రికేయులు విజయ్, జాని, సత్యనారాయణ, షాజహాన్, చంటి, నరేష్ మరియు నరసింహరావు, ఆసీఫ్, రామారావు, పిన్ను, ఎలక్ట్రానిక్ మీడియా నుండి శ్రీనివాస చారి, ఈశ్వర చారి, రియాజ్, జీవన్, ఫిరోజ్, సత్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి





రంపచోడవరం, మేజర్ న్యూస్ : విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు, సిబ్బంది శ్రద్ధ వహించాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచించారు. రంపచోడవరం గురుకుల కళాశాల ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే శిరీష దేవి భోజనం చేసారు. రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ రంపచోడవరం లోని బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, గురుకుల జూనియర్ కళాశాలను పరిశీలించడం జరిగింది.

రంపచోడవరంలో గురుకుల పాఠశాల, కళాశాలలలో పరిశీలించడానికి వెళ్ళిన ఎమ్మెల్యే అక్కడి కళాశాల భోజనశాలను తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులు భోజనం చేసే సమయం కావడంతో ఎమ్మెల్యే శిరీష దేవి విద్యార్థినులతో కలిసి భోజనం చేయడం జరిగింది. అనంతరం కళాశాల, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ నీటి సమస్య ఉందని, అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో కోతుల బెడద ఎక్కువ ఉండటంతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తమ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రధాన సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత శాఖ అధికారులకు లేదా లిఖితపూర్వకంగా తమకైనా ఇవ్వాలని ఎమ్మెల్యే శిరీష దేవి యాజమాన్యానికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన, డిప్యూటీ వార్డెన్ పద్మావతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.వై.భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు సలాది బాపిరాజు పాల్గొన్నారు.

## ప్రాథమిక హక్కులు, విధులపై అవగాహనకై ఈ నెల 27న వర్క్‌షాప్



కాకినాడ, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు, ప్రాథమిక విధులు అందరికి అవగాహన కల్గించేందుకుగాను ఈనెల జూలై 27వతేదీన స్థానిక డి కన్వెన్షన్‌లో 17వ రాష్ట్ర స్థాయి ఎస్సీ, ఎస్టీ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ వ్యవస్థపకులు, ప్రముఖ న్యాయవాది పినిపే వెంకటరామకృష్ణ తెలిపారు. బుధవారం ఇంద్రపాలెం లాకుల వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లకు దగ్గరవుతున్నా దళిత, గిరిజన ప్రజలు పూర్తి స్థాయిలో బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో దళిత, గిరిజన సామాజికవర్గాల ప్రాధాన్యత సంపాదించుకునే విధంగా అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ గత పదేళ్లుగా విశేష కృషి చేస్తుందని తెలిపారు. ఈ వర్క్ షాప్ నకు రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రాఖ్యాతులు సంపాదించుకున్న విశ్రాంత న్యామూర్తులు, న్యాయవాదులు, విశ్రాంత వైద్య నిపుణులు, సమాజం పట్ల అవగాహన కలిగి మార్పు కోసం తపించే వివిధ రంగాలకు చెందినవారు హాజరవుతున్నట్లు ఏఏఎఫ్ వ్యవస్థపక అధ్యక్షులు పినిపే వెంకటరామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సత్తా నాయకులు బచ్చల కామేశ్వరరావు, పిల్లి శివకుమార్ తదితరులు ఉన్నారు.